

# ప్రేమాయణం

## భీమరాజు వేంకట మల్లికార్జునం

"వాదస్తం మొగుడు చెబితే వినడు కొడితే ఏడుస్తాడు. అలావుంది మీ పద్ధతి చూస్తే" అంది మా ఆవిడ, యిలా ఆఫీసునుంచి యింటికి వచ్చి, అలా గదిలోకి అడుగు పెట్టానో లేదో!

"యిప్పుడేమయిందే? నేనెప్పుడు నీ మాట వినలేదు? కొట్టినపుడు ఎప్పుడు ఏడిచాను? అసలు నువ్వెప్పుడూ గట్టిగా కొట్టినట్టులేదే!"

"చాల్లెండి సంబడం నలుగురికీ వినబడాల ఏమిటి? మా అమలాపురం అన్నయ్య, యీ రాత్రి వస్తున్నాడు" అని వారం రోజుల్నుంచీ చెబుతున్నా ఆ ధ్యాసే వున్నట్టు లేదేమిటి? అసలు మా వాళ్ళ పొడ అంటేనే మీకు గిట్టదు. అంత యిష్ట లేకపోతే, వద్దని చెబితే, రావద్దని వుత్తరం రాసేదాన్ని కదా!

బాగుందేవ్... ఏమయినా అంటే, యిదొక్క మొదలెట్టావు. వారం రోజుల్నుంచీ చెబుతున్నావని యిక ఆ రైలు స్టేషన్లోనే సాయంత్రం పూ బిచానా పరచుకోమంటావా ఏమిటి? యీ రోజ రాత్రికి కదా. యిద్దరం కలిసి స్టేషన్‌కెళ్ళి తీసుకొద్దాంలే అన్నాను అంతే!

మా ఆవిడ మొహం వెయ్యి కాండిల్ బల్బుల వెలిగిపోయింది. ఆ కాంతికి తట్టుకోలేక, నా కళ్ళు ఒక్కసారిగా జిగేలుమని రెండు నిముషాలపాటు మసకబారి పోయాయి.

త్వరగా భోజనాలు చేసి వెళ్దామని, భోజనాని కూర్చున్నాము. యింతలో బయట ఆటో ఆగి 'ఎవరా' అని అనుకుంటుండగా "అమ్మాయ్.. యిందూ" అని పిలుపు వినబడింది. నా ఆవి చెంగున హాల్లోకి పరిగెత్తి తలుపుతీసింది.

"రా అన్నయ్యా రా! అంతా కులాసాయేనా ఎక్స్‌ప్రెస్‌లో వస్తానని రాసావుకదా! యిప్పుడే రై వచ్చావు? నువ్వు రావడం ఆలస్యం అవుతుందని మేము భోజనం చేసి, అక్కడకు వద్దామనుకుంట న్నాము. నీకు యిల్లు సులువుగా దొరికిందా? నువ్వు కూడా త్వరగా......"

"ఆపు... ఆపు గుర్రాన్ని కట్టెయ్యి. గుమ్మ మీదే వుంచి మాట్లాడేస్తున్నావు. లోపలకి రానియ్య యింతకీ మీ ఆయేనేడీ?"

యింతలో నేనక్కడకి వెళ్ళగానే "మా చలప అన్నయ్య. మా పెద్దనాన్నగారి అబ్బాయి" అ నాకు పరిచయం చేసింది. "నమస్కారం రండి" అన్నాను.

"నమస్కారం బావగారూ! మీ పెళ్ళి రాలేకపోయాను. మా అమ్మాయి మిమ్మల్నేమీ వేపుకు తింటం లేదుకదా! దానికి చిన్నప్పట్నించి బెండకాయ వేపుడు కూరంటే యిష్టం."

"లోపలకి రండి. యిన్నాళ్ళకు నా బాధల వినేవారు వున్నారని తెలిసి చాలా సంతోషంగ వుంది తీరిగ్గా చెబుతాను. ముందుస్నానం చేసి భోజనం చెయ్యండి" అన్నాను నవ్వుతూ!

మా ఆవిడ నాకేసి గుర్రుగా చూ "ఆయనంతేలే అన్నయ్యా! తిన్నది అరక్క అలా అంటారు" అంది.

"అదేం. నువ్వు బాగానే వంటచేస్తావుగా అరక్కపోడానికేముంది. కుక్కరు లేదా ఏమిటి?" అనేసి బాగా నవ్వేసాడు. నేను కూడా జ కలపగానే, "లే... లే అన్నం చల్లారిపోతుంది" అ

మాట మార్చి, లోపలకి దారితీసింది.

స్నానమయ్యాక, భోజనం చేస్తూంటే "బావగారూ! మీరు ఎక్స్‌ప్రెస్‌లో వస్తానని రాశారుకదా! మరి యిప్పుడే రైల్లో వచ్చారు" అని అడిగాను.

"అసలు మీరు వుత్తరం చదివారా బావగారూ!" అని అడిగేడు చలపతి.

'లేదండి. మాది వన్‌వే ట్రాఫిక్. నా వుత్తరాలన్నీ మా ఆవిడ కూడా చదువుతుంది. తన ఉత్తరాలు తనే చదువుకుని, సారాంశమే చెబుతుంది' అన్నాను.

"ఓహో. అది వాళ్ళ పుట్టింటారి అలవాటులే! ఏమే అమ్మాయ్ వుత్తరం సరిగ్గా చదివావా?"

"చదివాను అన్నయ్యా!"

"చదివే వుంటావులే. కాని సంతోషం ఎక్కువయిపోయి, సరిగ్గా అర్థం చేసుకుని వుండవు. అందులో "ఎక్స్‌ప్రెస్‌లో వస్తున్నాను. నా కోసం అనవసరంగా బస్‌స్టాండ్‌కి. రావొద్దు" అని రాసాను కదా!

"అదేమిటి అన్నయ్యా గోదావరి ఎక్స్‌ప్రెస్ అని రాసావు కదా?"

"గోదావరిలో మీ అక్కని చూసి, అక్కడి నుండి, అంటే గోదావరి నుంచి ఎక్స్‌ప్రెస్‌లో వస్తున్నాను అని వ్రాసాను. నువ్వేమో గోదావరి ఎక్స్‌ప్రెసని చదువుకుని, తరువాత బస్‌స్టాండ్ మాట చదువుకోకపోతే నేనేం చేయను?" అన్నాడు చలపతి నవ్వుతూ.

భోజనం అయిన తరువాత "నేనలా ఏదేనా సినిమాకి వెళ్ళివస్తాను. వరండాలో పక్కవేసి, తలుపులేసుకోండి. నాకు ఎవరేనా కొత్తగా పెళ్ళయిన వాళ్ళింట్లో సాయంత్రం నుంచి అర్ధరాత్రి లోపులో అక్కడ వుండటం యిష్టం లేదు. భోజనం తప్పనిసరి గనుక డిస్టర్బుచేయక తప్పదు. యింకే మీ మాట్లాడొద్దు" అని చెప్పి వెళ్ళిపోయాడు.

యీ చలపతి మా ఆవిడకి స్వయాన పెద్దతండ్రి కొడుకు. నాకంటే ఓ పదేళ్ళ పెద్ద. కాలేజీలో వుండగా, ఏదో ప్రేమాయణంతో మనసు విరిగిపోయి, తరువాత పెళ్ళిచేసుకోకుండా బ్రహ్మచారిగానే వున్నాడు.

మరునాడు వుదయం కాఫీ త్రాగుతుంటే, ఏమండి బావగారూ! సినిమా ఎలావుంది? అన్నాను.

"నా పిండాకూడులా వుంది. ఏం సినిమాలండి యివి? యిదివరలో హీరోలు, ఆడపిల్లలని తమ చుట్టూ తిప్పించుకుంటే, యీ రోజుల్లో హీరోలు వట్టి జీరోలై, వాళ్ళ చుట్టూ తిరుగుతూ మన పరువు తీస్తున్నారు" అన్నాడు చలపతి.

కాసేపయిన తర్వాత "నేనీ వూరు వచ్చిన పని చెబుతున్నాను. నాకన్నా మీరిద్దరూ చిన్నవాళ్ళయినా, మిమ్మల్నిద్దరిని, ముఖ్యంగా మిమ్మల్ని ఒక సహాయం కోరాలని వచ్చాను. మనసులో పెట్టుకుని, ఒక మోడవుతున్న జీవితాన్ని చిగురింపచేయడానికి సహకరించండి" అన్నాడు చలపతి.

"చెప్పండి అన్నాను విషయం ఏమిటో తెలియకపోయినా తప్పకుండా సాయంచేస్తాం" అని భరోసాయిస్తూ.

"ఏమీలేదు బావగారూ, మీ వూళ్ళో మీ యింటి ఎదురుగా సుజాత, నీరజ అనే అమ్మాయిలుండేవారు కదా! పెద్దమ్మాయి నీరజ విషయం ఏమయినా తెలుసా?

"వాళ్ళిద్దరూ యివూళ్ళోనే వున్నారు. సుజాత మా ఆఫీసులోనే పనిచేస్తుంది. అప్పుడప్పుడు మనింటికి కూడా వస్తూంటుంది" అన్నాను మా ఆవిడకేసి చూడకుండా. "చదువుకునే రోజుల్లో, నీరజ ఎవరినో ప్రేమించి తిరా అతను పెళ్ళిచేసుకోను అంటే ఆత్మహత్యాప్రయత్నం చేసి, తరువాత తన మేనమామనే పెళ్ళిచేసుకుంది. కానీ, పెళ్ళయిన రోజునే గుండెపోటు వచ్చి పోయాడు, దాంతో అక్కడ వుండటం యిష్టం లేక, పై చదువులకి విశాఖపట్నం వచ్చి, యిప్పుడు యీ ఊరులోనే లెక్చరరుగా పనిచేస్తూ, చెల్లెల్ని కూడా దగ్గర పెట్టుకుంది" అని చెప్పాను.

అసలు విషయం అది కాదు. నీరజ, శ్రీనాథ్ అనే తన క్లాస్‌మేట్‌ని ప్రేమించింది. కాని, ఆమె తల్లి మాత్రం, సకల దుర్గుణాదిరాముడైన, తన తమ్ముడికిచ్చి పెళ్ళిచేయాలని తలపెట్టింది. నీరజ ఎంత బ్రతిమాలినా వినలేదు సరికదా, శ్రీనాథ్‌ని ప్రాణం మీద తీపివుంటే వూరొదిలి వెళ్ళమని హెచ్చరించారు కూడా. చివరకు నీరజ, నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్య చేసుకోబోతే ఎలాగో రక్షించి, వెంటనే మేనమామకిచ్చి బలవంతంగా పెళ్ళిచేసారు. ఏంలాభం... అదే రోజున అతను గుండెపోటు వచ్చి పోయాడు. నీరజ కింక ఆవూళ్ళో వుండటం యిష్టం లేక పై చదువుల కోసం విశాఖపట్నం వెళ్ళి, యిప్పుడు వుద్యోగరీత్యా యీవూళ్ళో వుంది. ఆ శ్రీనాథ్ ఎవరోకాదు నేనే. నీరజని కలవాలనే వచ్చాను అన్నాడు చలపతి.

అదేమిటి మీ పేరు చలపతి కదా!

"నా పూర్తిపేరు శ్రీనాథ చలపతి. నీరజకు చాలా అన్యాయం జరిగింది. అందుకని ఆమె ఒప్పుకుంటే, నేను పెళ్ళిచేసుకుంటాను. మీరెలాగైనా ఆమెను ఒప్పించాలి.

"నిజంగా" అన్నామిద్దరం ఆనందంతో.

"నిజమే. యిన్నాళ్ళు నీరజకు అన్యాయం జరిగిందని బాధతో నేను పెళ్ళి చేసుకోలేదు. పెళ్ళంటూ చేసుకుంటే నీరజనే చేసుకుంటాను. లేదా ఆజన్మాంతం బ్రహ్మచారిగానే వుండిపోతాను" అన్నాడు చలపతి దృఢంగా.

మేమే విధంగా సాయం చేయాలో చెప్పండి. నీరజ చెల్లెలు సుజాత మా ఆఫీసులోనే పనిచేస్తూంది అన్నాను.

"యింకేం సుజాతను యిక్కడకు పిలిపించి, వాళ్ళ అక్కవుద్దేశం ఏమిటో కూడా తెలుసుకోండి. తరువాత ఏంచేయాలో ఆలోచిద్దాం" అన్నాడు చలపతి.

"సరే! మా ఆఫీసుకి ఫోన్‌చేసి......" మా ఆవిడ మొహంలోకి చూశాను. బ్రహ్మాండంగా రంగులు మారుతున్నాయి. చలపతి గారు చూడకుండా ఆ అమ్మాయి మన యింటికి రావడం వల్ల, నీకెలాంటి ఆపద రాదన్నట్లు అభయహస్తం యిచ్చి 'మా ఆఫీసుకు ఫోన్‌చేసి మనింటికి రమ్మంటాను' అన్నాను.

సాయంత్రం సుజాత రాగానే నేను, మా ఆవిడ ఆ కబుర్లు, యీ కబుర్లు చెప్పి, "సుజాత! మాకు నీతో కొంచెం పనివుంది. నీ సహకారం కావాలి" అన్నాను.

"అభీష్ట సిద్ధిరస్తు" అంది సుజాత నవ్వుతూ.

"శ్రీనాథనే పేరు విన్నావా?"

"విన్నాను. ఆయన మీకెలా తెలుసు?"

"తరువాత చెబుతాను. ఆయన గురించి నీ అభిప్రాయమేమిటి?"

"శ్రీనాథ్ గారు మా అక్క క్లాస్‌మేట్‌గా నాకు తెలుసు. చాలాసార్లు కాలేజీలో చూశాను. రెండు మూడు సార్లు మాట్లాడేమేమో కూడా! గిట్టని వాళ్ళు చెప్పిన మాటలు విని, పవిత్రంగా వుండే వాళ్ళ స్నేహానికి అసహ్యమయిన సంబంధం అంటుగట్టి, మా అక్కయ్యకేమి అన్యాయం జరుగుతోందోనని, తను వద్దంటున్నా మా మామయ్యకిచ్చి పెళ్ళి చేసారు. కానీ ఆరోజే అతను గుండెపోటు వచ్చి పోగానే అల్పాయుష్కుడ్నిచ్చి, కన్నకూతురు గొంతు కోసా మని మా అమ్మనాన్న బెంగపెట్టుకున్నారు. దీనికి తోడు, శ్రీనాథ్ గారి గురించి, అసలు సమాచారం తెలుసుకుని, అంతటి మంచివాడిని అల్లుడిగా పొందలేనందుకు చాలా బాధ పడ్డారు.

"యిప్పుడు మీ అక్క పరిస్థితి ఏమిటి?"

"ఏముంది! ఎంతసేపూ, ప్రైవేట్లూ, కాలేజీ అని ఏదో విధంగా బిజీగా వుంటుంది. ఏ పనిలేకపోతే, ఏదో ఆలోచిస్తూ కూర్చుంటుంది. ఏరోజయినా, శ్రీనాథ్ గారి విషయం వస్తే, తనవల్ల ఆయనకి చెడ్డపేరు వచ్చిందని బాధపడుతుంది" అంది సుజాత.

"సరే! మీ అక్కయ్యకి మళ్ళీ పెళ్ళి చేసే ఆలోచన ఏమయినా వుందా?"

"మా అమ్మానాన్నలకు వుంది. మా అక్కకయితే, ఆ ఆలోచన రాకపోవచ్చు. నాకు మాత్రం ఎలాగైనా అక్కని ఒప్పించి, అది పెళ్ళిచేసుకుని,

కలకలలాడుతూంటే చూడాలని వుంది.''

''ఒకవేళ శ్రీనాథ్ చేసుకుంటానంటే.''

సుజాత ఒక్కసారి సంతోషపడిపోయి వెంటనే నిట్టూర్చి ''అంతటి అదృష్టమా? ఆయన ఎక్కడున్నారో ఏమో! పెళ్ళి అయి పిల్లలు కూడా వుండి వుంటారు'' అంది.

మేమిద్దరం నవ్వాము. ఆ పొరపాటు ఏమీ జరగలేదు. మా అక్క జీవితం నరకం అయిపోయిందని బాధపడి, తను కూడా పెళ్ళి మానేసి, బ్రహ్మచారిగానే వున్నాడు'' అన్నాను.

''ఆయన ఎక్కడున్నారు యిప్పుడు?''

''మా యింట్లోనే. మా ఆవిడకి అన్నగారే. పెద్దనాన్నగారి కొడుకు. నిన్ననే వచ్చాడు.''

''అయితే ఆయన కాళ్ళు పట్టుకునైనా, మా అక్కయ్యతో పెళ్ళికి ఒప్పిస్తాను.''

''మరి మీ అక్కయ్య ఒప్పుకోవద్దూ?''

''ఆ విషయం నాకు వదిలేసి, మీరు కూడా శ్రీనాథ్ గారిని ఒప్పించండి. యింక ముహూర్తమే ఆలస్యం.''

ఆ సమయానికి శ్రీనాథ్ (చలపతి) అక్కడికి వచ్చాడు. నేను నవ్వుతూ ''బావగారూ యీ అమ్మాయి సుజాత . యీయన శ్రీనాథ్, మా ఆవిడ అన్నగారు'' అని ఒకళ్ళనొకళ్ళకి పరిచయం చేసాను.

''నమస్కారం బావగారూ'' అంది సుజాత.

యీ దెబ్బతో మేం ముగ్గురం కళ్ళు తేలేసాం. సుజాత మాత్రం నవ్వుతూ చిలిపిగా ''అమ్మయ్యకి బావగారైతే, నాకూ బావగారే కదా'' అంది. మా ఆవిడ ఒళ్ళు మరిచిపోయి, సుజాతని గట్టిగా వాటేసుకుంది. మనసులో ఏ వుద్దేశమో పెట్టుకుని, నాకు మాత్రం శ్రీనాథ్ పెళ్ళి దేవుడెరుగు ఏదో నీలాపనింద పోయినట్లు సంతోషం వేసి, మా ఆవిడ కేసి చూసాను. మా ఆవిడ కొత్త పెళ్ళి కూతురులా సిగ్గుపడి పోయింది.

''ఏమ్మా కులాసాయేనా? ఎప్పుడో నాలుగేళ్ళనాడు చూశాను.మీ అమ్మానాన్న ఎక్కడున్నారు? అంతా క్షేమమేనా?'' అని అడిగాడు శ్రీనాథ్ అదే మా చలపతి.

''అంతా క్షేమమేమండి బావగారూ. నా గురించి, అమ్మానాన్న గురించి అడిగారు. యింకెవరూ గుర్తులేదా?'' అంది సుజాత గంభీరంగా.

''అదేరా వాళ్ళ అక్కయ్య నీరజ తెలుసు కదా యిక్కడే వుంది'' అంది మా ఆవిడ విషయాన్ని కొస్తూ.

''తెలియకేం! నీరజ జీవితం మోడయిపోయింది. జరిగిన అన్యాయానికి నేను కూడా కొంచెం బాధ్యుడినే'' అన్నాడు శ్రీనాథ్ ఎంతో బాధగా.

వాతావరణం తేలికచేస్తూ ''బాగుందండోయ్ . అక్కడ మా అక్క, తన వల్ల మీకు చెడ్డపేరు వచ్చిందని బాధ పడుతుంది. అందుకని, యీ బాధలు తీరిపోయే మార్గం ఆలోచిద్దాం'' అంది సుజాత గుంభనంగా.

''చాలా అదృష్టవంతుడ్ని'' అంటూ కళ్ళు తుడుచుకుంటూ, ''క్షమించండి. మొహం కడుక్కుని వస్తా'' అంటూ లోపలకి వెళ్ళిపోయాడు శ్రీనాథ్ . అతడు ఎంత బాధ పడుతున్నాడో మా కర్థమయింది.

''శర్మగారూ మా అక్క చాలా అదృష్టవంతురాలు. యీ పెళ్ళి జరిపించి తీరతాను. రేపు ఆయన్ని, ఎలాగైనా మా యింటికి పంపించండి. ఎప్పుడు రావాలో ఫోన్‌చేసి చెబుతాను. మిగిలిన విషయాలు నేను చూసుకుంటాను''అంది సుజాత సంతోషంగా.

చలపతి (శ్రీనాథ్) బయటకు వచ్చాక, నీరజ విషయం మాట్లాడకుండా, మిగిలిన విషయాలు సర్దాగా మాట్లాడుకున్నాక, సుజాత ''వెళ్ళొస్తాను'' అని చెప్పి వెళ్ళిపోయింది.

సుజాత యింటికి చేరిన సమయానికి, నీరజ, అప్పుడే ప్రైవేటుకు వచ్చిన స్టూడెంట్స్‌ని పంపించి, తీరిగ్గా, కూర్చుని వుంది. సుజాత, అక్కపక్కన చేరి ''మా అక్క చాలా మంచిది'' అని ముద్దుపెట్టుకుంది.

''ఏమిటే సుజా! కాకా పడుతున్నావు?''

''ఏంలేదే. నీ వల్ల నాకు కొంచెం సాయం కావాలి''

''అనుకున్నాలే... అడుగు ఏం కావాలో!''

''తరువాత కాదంటే ఒప్పుకోను. ప్రామిస్ చెయ్యాలి''

''ప్రామిస్'' అంది నీరజ నవ్వుతూ.

''మా ఆఫీసులో ఒకాయనకు, ఏదో సమాచారం కావాలిట. చాలా ముఖ్యం అంటున్నారు'' అంది సుజాత.

''దీనికింత బ్రతిమాలడం ఎందుకే? రేపు కలవే. యింట్లో వుంటాను తీసుకురా.''

''అలాగే. కాని నాకు కలవు దొరకదు అందుకని ఆయన్నే పంపిస్తాను.''

''ఫరవాలేదు మధ్యాహ్నం నాలుగ్గంటలకు రమ్మను.''

''థాంక్యూ అక్కా థాంక్యూ''

''యింతకీ ఎవరే అతను? ఏదైనా ప్రేమాయణమా?'' అంటూ నవ్వింది నీరజ.

''మరే!'' అలాంటిదేలే తినబోతూ రుచి ఎందుకడుగుతావూ?'' అంటూ నవ్వుకుంటూ తన గదిలోకి వెళ్ళిపోయింది సుజాత. నీరజ, కాసేపు ఏదో ఆలోచనలో పడి, తరువాత తమా భోజనానికి లేచింది.

మరునాడు సాయంత్రం నాలుగ్గంటలకి, నీరజ హాల్లో కూర్చుని రేడియో వింటూ కూర్చుంది. కాలింగ్‌బెల్ చప్పుడవగానే, తలుపు తీసింది. ఎదురుగా శ్రీనాథ్ .

ఒక్కసారిగా యిద్దరూ ఒకరినొకళ్ళు చూసుకుంటూ ప్రతిమల్లే నిలబడిపోయారు. ఏదో తెలియని ఆనందం, ఆప్యాయత, మొహంలో వెల్లివిరిసి, అప్రయత్నంగా యిద్దరి కళ్ళు చెమ్మగిల్లాయి.

నీరజ తేరుకుని ''లోపలకి రండి'' అంది.

శ్రీనాథ్ ''బాగున్నావా? నీరజా'' అన్నాడు.

''యిలాగ వున్నాను, మీరెలా వున్నారు''

''బాగానే వున్నాను''

కాసేపు ఏం మాట్లాడాలో అర్థం కాక మౌనంగా కూర్చున్నాడు. నీరజ లోపలకెళ్ళి, కాఫీ తెచ్చియిస్తూ.

''మా చెల్లాయి ఆఫీసులోనే పనిచేస్తున్నారట కదా! అని అడిగింది నీరజ.

''అబ్బే! ఎమ్.ఏ., అయిన తరువాత, అమలాపురంలోనే లెక్చరర్‌గా వుంటున్నాను. మా చెల్లియిని చూడాలని యీవూరు వచ్చాను.''

''మరి నాకు సుజాత అలా చెప్పిందేమిటి?''

''నిన్న మీ చెల్లాయి, మా చెల్లియి యింటికి వచ్చినపుడు, నన్ను గుర్తుపట్టి, మీ యింటికి రమ్మంది. నీతో యిలా చెప్పిందన్నమాట. వట్టి చిలిపి పిల్ల.''

''ఆ చిలిపితనం, అల్లరితోటే నాకు యింత మనశ్శాంతి యిస్తూంది. దాని గురించైనా నేను బ్రతకడం నేర్చుకున్నాను. నా దురదృష్టం దానికి రాకుండా చూస్తాను. అది సరే! పిల్లలెంత మంది?

## ఇదో ఆకర్షణ

'ఖయామత్ సే' లో తొలిసారి జంటగా ప్రేక్షకులను ఆకట్టుకున్న అమీర్‌ఖాన్ జూహీ చావ్లా ఆ తర్వాత పెద్దగా కలిసి నటించనప్పటికీ 'అమీర్‌ఖాన్ అంటే నాకెందుకో అంత ఇది' అంటూ జూహీచావ్లా పత్రికా ప్రకటనలిస్తోంది. అయితే అమీర్ మాత్రం మాధురితో నటించడానికి ఉత్సాహపడుతున్నాడు.



మీ శ్రీమతి పేరేమిటి?''

''శ్రీమతి వుంటే కదా పిల్లల విషయం'' యింకా పెళ్ళిచేసుకోలేదు.''

''ఎన్నాళ్ళు యిలా వుంటారు.''

''నిన్నటి వరకూ. యీ జన్మంతా అనుకున్నాను. కాని యిప్పుడో అమ్మాయి కరుణిస్తే, పెళ్ళిచేసుకో దల్చుకున్నాను. అందుకు నీ సహకారం కావాలి'' అన్నాడు శ్రీనాథ్.

''తప్పకుండా! మీరైనా సుఖంగా వుండాలని నా ఆశ. యింతకీ ఎవరామె?''

''ఎవరో అయితే ఎందుకు నీరజా! నువ్వే?''

''నేనా'' ఆశ్చర్యం, ఆనందం ముప్పిరిగొనగా అంది నీరజ.

''అవును నీరజా! నీకు జరిగిన అన్యాయం తెలిసి కూడా, నేను పెళ్ళిచేసుకుని ఆనందంగా వుంటా నని ఎలా అనుకున్నావు? నువ్వు యిక్కడ వున్నావని తెలిసిన మరుక్షణమే బయల్దేరి వచ్చాను. నువ్వు మళ్ళీ కలకలలాడుతూంటే చూడాలి. అందుకే నా యీ ప్రతిపాదన.

''నా కోసం జాలిపడి, త్యాగం చేస్తున్నారా?''

''అంత పెద్దమాట అనకు నీరజా... యిది నా కర్తవ్యం అనుకుంటున్నాను.''

''నన్ను ఆలోచించుకోనీండి''

''బాగా ఆలోచించుకో. చివరకు మాత్రం 'సరే' అను'' అన్నాడు శ్రీనాథ్ బ్రతిమాలే ధోరణిలో.

''ఒక వేళ కాదంటే'' అంది నీరజ కొంటెగా.

''యీ సారి ఎవరికి కనబడకుండా, ఏ హిమాలయాలకో పారిపోతాను''అన్నాడు శ్రీనాథ్.

యిద్దరూ వాతావరణం కొంచెం తేలికయినట్లు ఫీలయి, తరువాత కాసేపు యిద్దరి కాలేజీల విషయాలు మాట్లాడుకున్నాక, మళ్ళీ కలుస్తానని, శ్రీనాథ్ వెళ్ళిపోయాడు.

సాయంత్రం సుజాత యింటికి వచ్చేసరికి నీరజ హాల్లో కూర్చుని, తనని చూసికూడా పలకరించ కుండా సీరియస్‌గా వుండిపోయింది. దాంతో సుజాతకి గాబరా పట్టుకుంది.భోజనాలు అయ్యాక.

''ఏయ్ సుజాతా! యిలా రా!''

ఏమక్కా! భయపడుతూ అడిగింది సుజాత.

''సాయంత్రం వచ్చినాయన మీ కంపెనీలో పనిచేస్తున్నాడా? అబద్ధాలెందుకు ఆడుతున్నావే'' దబాయించి అడిగింది నీరజ.

సారీ అక్కా నిన్న శర్మగారింట్లో ఆయన్ని చూసి, యీ రోజు మనింటికి రమ్మన్నాను. మీరిద్దరు కలిసే వరకు సస్పెన్సులో వుంచాలని నీకు చెప్పలేదు అని ఏడుపు మొహం పెట్టింది సుజాత.

''సరేలే! ఏడుపెందుకు? యింకా ఏం మాట్లాడుకుని మీరంతా గూడుపుఠాణి చేసారు'' అని లాలనగా అడిగింది.

సుజాత ధైర్యం తెచ్చుకుని ''ఆయన యిన్నాళ్ళు నీకు తగని కష్టం వచ్చిందని తనుకూడా బ్రహ్మచారిగా వున్నాడుట. నిన్నెలాగైనా ఒప్పించి, పెళ్ళిచేసుకోవాలని యీవూరు వచ్చి, శర్మగారి ద్వారా నా సహకారం కోరితే, మా అక్క కలకలలాడుతూ వుంటే నాకేమీ అక్కర్లేదు. అక్కని నేనొప్పిస్తానని వాళ్ళకు మాటయిచ్చాను. మరి యిప్పుడేమంటావు?

''నువ్వు ఒట్టి చిలిపి పిల్లవని అంటాను'' అంది నీరజ సుజాత తల తన ఒళ్ళో పెట్టుకుంటూ.

''అంటే ఒప్పుకున్నట్టేగా! మా అక్క ఎంత మంచిదో! మా అక్క పెళ్ళికూతురాయెగా మా శ్రీనాథ్ బావ......

''నోర్మూసుకోవే మొద్దూ'' అంటూ నవ్వు తూ సుజాతని ముద్దుపెట్టుకుంటే...

''ఎన్ని యిస్తావో యిప్పుడే ఇయ్యి. మా బావగారు వచ్చిన తరువాత నాకేమీ మిగలవు. అంటూ సంతృప్తిగా అక్క ఒళ్ళోనే కబుర్లు చెబుతూ నిద్రపోయింది.

యింకా విశేషాలేముంటాయండి? ఒక మంచి శుభముహూర్తానా, నీరజకి, శ్రీనాథ్ కి రిజిష్టరాఫీసులో ఘనంగా పెళ్ళి జరిగిపోయింది. నీరజ తల్లిదండ్రులు, బాగా దగ్గరి చుట్టాలు, స్నేహితు లూ కూడా వచ్చి ఎంతో ఆనందించి, ఆ యిద్దర్నీ, పనిలో పనిగా మా యిద్దర్నీ దీవించి, సుజాతను కూడా బాగా మెచ్చుకున్నారు.

రెండురోజుల తర్వాత, మేము కూడా శ్రీనాథ్ తో వాళ్ళ వూరువెళ్ళి, ఆ సాయంత్రం వరకూ కబుర్లు చెప్పుకున్నాక, నేను లేచి ''అయ్యా... బావగారూ! మేమిద్దరం అలా సినిమాకు వెళ్తున్నాం. తలుపులేసుకుని పడుకోండి. ఎవరేనా కొత్తగా పెళ్ళయ్యిన వాళ్ళింట్లో, సాయంత్రం నుంచి, అర్ధరాత్రివరకూ, అక్కడ వుండటం యిష్టం లేదు. భోజనానికి మధ్యలో డిస్టర్బు చేయడం తప్పదు'' అన్నాను.

''బావగారు నా మాట నాకే అప్పచెప్పారే! అన్నాడు శ్రీనాథ్ నవ్వుతూ నీరజ సిగ్గుల మొగ్గయింది.''

బయటకు వస్తూంటే ''ఏ సినిమా అండీ?'' అంది మా ఆవిడ.

నీ మొహం సినిమా ఏమిటి? లాడ్జిలో గది తీసుకున్నాను అన్నాను మా ఆవిడకేసి ముచ్చటగా చూస్తూ.

మా ఆవిడ సిగ్గుల మొగ్గ......

అబ్బే... రాయి తగిలి నేనే మొగ్గవేసాను.

## వెరైటీ అనిల్



పక్క ఫోటో కనిపిస్తున్న అనిల్‌కపూర్ వెరైటీగా లేదూ! దర్శకుడు యాష్ చోప్రా తమ చిత్రం 'లంహే'లో అనిల్‌కపూర్‌ని ఇలా వెరైటీగా చూపిస్తున్నాడు. శ్రీదేవి ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తోంది.

